## పాత్రలు

| | | |
|---|---|---|
| పార్వతి | ) | అక్కా చెల్లెలు |
| గౌరి | ) | |
| స్వామి | | |
| లక్ష్మి | | |
| శేఖర్ | | |
| మజ్నూ | | |
| డాక్టర్ | | |



స్వామిగారి ఇల్లు హాలులో—

"పూవువంటిది స్త్రీ హృదయం, కొన్ని క్షణాల జీవితం."

(పాటయిపోయిన తర్వాత పార్వతి ప్రవేశిస్తుంది.) కారువచ్చి వెళ్ళిపోయిన చప్పుడు:—

పార్వ: ఇల్లంతా ఇంత నిశ్శబ్దంగా వుందేమిటి? ఇదుగో గౌరి.

గౌరి: ఎవరూ పార్వతి అక్కయ్యా. ఇదేమిటి ఎవరికీ చెప్పకుండా ఇలాగ జడివానలాగ వచ్చావు?

పార్వ: జడివానలాగ కనిపిస్తున్నానన్నమాట.

గౌరి: అదికాదు పారూ. ముందు ఎవరో అని గుర్తుపట్టలేకపోయాను. ఆ వేషం అదీ···

పార్వ: బయట వర్షం పడుతూవుంది. రెయిన్ కోటు అదీ అలాగ కనిపించిందేమో. ఇంతకూ నేను ఆనవాలు పట్టలేనంత మారిపోవడానికి, ఇల్లు విడిచివెళ్ళి ఏవో ఏళ్ళూ పూళ్ళూ అయిపోయినట్టు అంటా వేమిటి గౌరి.

గౌ: లేదులే—నీకు కులాసాగా వుందా?

పార్వ: నిక్షేపంలా గుంది.

గౌ: లేదులే ఏలాగో కనిపిస్తావుంటేను. ఆ కన్నుమీద ఆ దెబ్బ ఏమిటి? అంత వాచిపోయింది.

పార్వ: ఏదో తగిలిందికాని అమ్మ ఏదీ?

గౌ: క్లబ్బుకి వెళ్ళినట్టుగా వుందేమోమరి. అన్నట్టు బావేడీ?

పా: బెంగుళూరులో వుండిపోయారు.

గౌ: మూడునాళ్ళ ముచ్చటలే మొగం మొత్తిందా మీ ప్రేమ వివాహం. హనీమూన్‌కని అంత దూరం వెళ్ళి అప్పుడే తిరిగి వచ్చేశావే అక్కయ్యా.

పా: చెల్లాయిమీద భ్రమపుట్టి···

గౌ: చెల్లాయిమీద భ్రమపుట్టితే ఇక్కడికెందుకొస్తావుకూడా తోడు తీసుకొచ్చేదానివి.

పా: ఇంటిమీద బెంగకలిగి వచ్చాను. ఉన్న బట్టలు మాసిపోయాయి. కొత్తవి తీసుకొని వెళ్దామని వచ్చాను. దానికి పెద్ద రాద్ధాంతం చేస్తావేమిటి గౌరి.

గౌ: ఓహో. బట్టలు బెంగుళూరులో దొరకవు. పాపం ఇంతదూరం రైలు ఖర్చులు పెట్టుకొని ఒంటరిగా తిరిగి వచ్చేశావు? ఉన్న సంగతి చెబుదూ···

పా: చిన్నక్కయ్య దగ్గరనుంచి జాబు వచ్చిందా?

గౌ: హైదరాబాద్ వెళ్ళి చేరుకున్నట్టు వ్రాశారంతే.

పా: వాళ్ళు హైదరాబాద్‌లో వుండడంలేదుగా···

గౌ: లేదు—నల్లగొండ జిల్లాలో ఏవో పల్లెటూళ్ళో వుంటున్నారట.

పా: అక్కడ నాస్తిక ప్రచారం చేస్తారా?

గౌ: మీరు కళకోసం జీవించినట్టే···

పా: మాకే··· ఆయన చాల గొప్ప బొమ్మ వేస్తున్నారు. వచ్చే నెలలో జరగబోయే ఆలిండియా ఎగ్జిబిషన్‌కి పంపిస్తారట.

గౌ: అవును. ఈ బొమ్మల్ని నమ్ముకుంటే కడుపు నిండా బువ్వ పెడతాయి.

పా: బువ్వకేం. అది లేకపోయినా ఫరవాలేదు. నాకు రోజూ సామాన్య జీవితం గడపాలి అంటే అసహ్యం. కొద్దికాలం జీవించినా గొప్పగా బ్రతకాలి. ఆయన కవి, గాయకుడు, కళాజీవి. ఈ జీవితం జీవించడానికే అంటూ వుంటాడు. మన జీవితాలన్నీ పూలతో పోలుస్తూ వుంటాడు. ఎక్కడున్నంటే అక్కడ ఎడతెగని పరిమళాన్ని వెదజల్లాలి అంటాడు··· తర్వాత పూవులాగ వాడిపోయినా సరే···

### శ్రీ వాత్సవ

గౌ: ఆయన గురించి నాకు తెలుసులే···నీవు అంతగా వర్ణించి చెప్పనక్కరలేదు.

పా: నీకెలాగ తెలుసు?

గౌ: నీకోసం వచ్చినప్పుడే చూచేవాన్ని.

పా: అంతేనన్నమాట···

గౌ: పోనీ పెళ్ళయిన తర్వాతనైనా ఒక ఇంటివాడై బుద్ధిగా వుంటేను···

పా: అంత ప్రకితం చెడ్డగా వుందేమిటా?···

గౌ: లేదులే··· అతని అలవాటుకు నీకు రాకుండా వుంటే చాలు···ముందు వేషం మార్పించాడా?

పా: ప్రకృతి ఇచ్చిన అందం—కప్పిపెట్టి వుంచడం ఆయనకు గిట్టదు.

గౌ: అందుకని ఇలాంటి వేషం వేయించాడా? ఇంతకంటె, ఆ షాపుల్లో పెట్టే బొమ్మలు నయం. ఆ తల ఏమిటి, ఆ డ్రెస్సేమిటి?

పా: గౌరీ చాలులే—నాకు ఇష్టమయింది అలాంటి బట్టలు కట్టుకున్నాను. అలాగ తయారయ్యాను నీకేం.

గౌ: నా అక్కయ్య అని ఇంటికి చూడడానికి వస్తే నాకు సిగ్గుగా వుంది··· అమ్మ వచ్చి చూస్తే ఏమంటుంది? నాన్నగారి కంటపడితే ఏమంటారు?

పా: అమ్మ ఎంతో మెచ్చుకుంటుంది. నాన్నగారు నాలో వచ్చిన మార్పుకి సంతోషిస్తారు. ఏదొచ్చి నువ్వే కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నావు?

పా: మరలాగ వున్నావే··· ఎవరికోసమో తపించిపోతూ వున్నట్టు··· నువ్వు కూడా ప్రేమలో పడ్డావేమిటి చెప్మా.

గౌ: లేదులే నీ కాలం గిక్కురలేదు.

పా: అయితే ఏదో వుందన్నమాటే···. నాన్నగారికి తెలుసా?

గౌ: ఎవరికీ తెలియదు.

పా: అయితే తొందరపడకు ఎందుకయినా మంచిది···

గౌ: దేనికి తొందర? ఏమైనా వుంటేకదూ.

పా: గౌరీ. నీకేదో కొత్త అందం వచ్చింది. ఏదో ఏదో అంకురం కలిగింది. నీ కళ్ళు కొత్త తళుకుతో మెరిసిపోతున్నాయి. నీ చెక్కిళ్ళు ఒక కొత్త కాంతితో.

గౌ: ఇంక అపు. పారూ ఏమిటే ఇన్నన.

పా: ఉన్న రహస్యం నాతో చెప్పు··· అమ్మతో చెప్పనా? ఎన్నాళ్ళనుంచి అతనితో పరిచయం?

గౌ: పోదూ? అన్నీ అలాంటి మాటలే.

(లక్ష్మి లోపలినుండి వస్తుంది)

ల: అరే—పార్వతి వచ్చిందా ఏమిటి. దాని గొంతుక వినిపిస్తుంది.

పా: ఇక్కడుంటే కనిపించడంలేదా?

ల: అరే—నువ్వేనా? ఆ కాలేజీ పిల్లలేమో అనుకున్నాను. ఎంతసేపయింది వచ్చి? శేఖర్ ఎక్కడ?

పా: ఆయన రాలేదు. నేనొక్కర్తెనే వచ్చాను.

ల: ఏమంత అర్జెంటుగా వచ్చేశావు?

గౌ: అమ్మా··· అక్కయ్యని కొంచెం తేరుకోనీ.

ల: ఏం పార్వతీ? ఎలాగుంది బెంగుళూరు? పర్వాలేకున్నావా?

గౌ: అయితేనేంలే మాకు హాయిగానే వుంది. చక్కని చోటు···

ల: శేఖర్ ఒక్కడూ అక్కడేం చేస్తున్నాడు?

పా: జెయిలులో వున్నారు.

గౌ: జెయిలులోనా? నేనప్పుడే అనుకున్నాను.

అ: గౌరి—నువ్వు లోపలికి వెళ్ళు. నీకెందుకీ గొడవలు.

పా: గౌరి అలాగుండే···—(గౌరి లోపలికి పోతుంది)—

అ: మామూలే. దానివంట్లో బాగాలేదని మీ నాన్న అనుమానం—అలాగ మంచంమీద పడుకోబెట్టి కదలకుండా చెయ్యాలని··· దానికేంగాని శేఖర్ జెయిల్లోకి వెళ్ళాడా? ఈ కాలంలో జెయిలంటే···

పా: చిన్న జెయిలులే···

అ: రాజకీయ నేరం ఏదైనా చేశాడా?

పా: రాజకీయాలు ఆయన కెందుకు? ఆయన దగ్గర పెళ్ళాని నోటుంది. ఆ హోటలువాడ తీసుకోవన్నాడు. ఘర్షణ అయింది. ఆ గ్లాసు తలుపులు పగలకొట్టాడు. జెయిలులో పెట్టారు. అయిదు వందలు జామీను కట్టాలి··· నాన్నని అడగాలని వచ్చాను.

అ: ఏమిటో అతని వ్యవహారం చిత్రంగా వుంది. ఆ వాలకం ఏమిటి? ఆ వేషం ఏమిటి ఇంతమంది పెళ్ళికొడుకు లుంటే ఇతనెక్కడ దొరికాడు.

పా: ఇంకా నయం సంతోషించు—నాన్నగారు పెట్టిన షరతులకు ఈ పెళ్ళికొడుకైనా దొరికాడు. కట్నాలు ఇవ్వరు. మా మనస్సుకి నచ్చినవాళ్ళుండాలి. పెళ్ళి అయి ఆరు నెల్లయినా స్వయంగా సంపాదించి జీవించగలిగి వుండాలి.

అ: పోనీ··· ఉంచివాణ్నే సంపాదించావు··· కాని ఈ జాతకమూ (గొడవా మొదలేవా···) మొదట్లోనే జెయిలులోకి వెళ్ళాడంటే అప్రతిష్ఠ.

పా: ముందు జామీనుమీద విడిపించుకొని బయట పడితే తర్వాత ఆయన చూసుకుంటాడట. ఆ అయిదు వందలూ నాన్నతో చెప్పి···

అ: నేను చెప్తాలే—నువ్వు లోపలికి పద··· ఆయనే వస్తున్నట్టుగా వున్నారు··· (స్వామి ప్రవేశం) కుక్క అరుపు—

స్వామి: వెధవ కుక్క··· వెధవ అరుపు యజమాని వచ్చినాసరే అరవడమే. ఈ కుక్కను ముందు కట్టెయ్యండి··· అబ్బబ్బ··· ఇది ఇల్లుకాదు నరకం క్రింద తయారయింది.

అ: స్వామీ··· రంగయ్య ఏడీ··· దీనిని పెరట్లో కట్టెయ్యమంటే··· వీధిలోకి తెచ్చాడు··· ఏమండీ!··· ఈ వేళ త్వరగా వచ్చేశారు. మీటింగు అయిపోయిందా? ఏం అలా గున్నారు?

స్వా: బాగానే వున్నాను. గౌరి కెలాగుంది?

అ: బాగానే వుంది··· దానికేం?

స్వా: పోనీలే··· గుడ్······ ఊ! నామనస్సేలాగో వుంది.

అ: ఆఫీసులో ఏమైనా జరిగిందా?

స్వా: ఆఫీసు గొడవకాదు—ఇంటి గొడవే అమ్మీ.

అ: ఇంటిగొడవా? మళ్ళీ ఏం వచ్చింది? ఇద్దరు పిల్లలూ పెళ్ళిళ్ళు చేసుకున్నారు. అల్లుళ్ళతో కాపురాలు చేస్తున్నారు.

స్వా: హైదరాబాదు నుండి రాధ వుత్తరం వ్రాసింది. వాడికి వుద్యోగం సద్యోగం లేదట.

అ: భూదానం··· శ్రమదానం ఏదో అన్నారు.

పా: ఈ దానాలన్నీ చేయించేవాడికి ముందు అన్న దానం పెట్టేవాడుండవద్దూ.

అ: అదేదో పల్లెటూళ్ళో వున్నారుకదూ.

పా: అక్కడ క్యాంపుకి వెళ్తే అతగాడిని జాస్తిక వాదని పట్టుకుని తన్నారట. దానితో హైదరాబాదు చేరుకున్నారు.

అ: గట్టి దెబ్బలు తగిలాయటనా?

స్వా: గట్టిదెబ్బలో వట్టిదెబ్బలో ఆసుపత్రిలో వున్నాడు.

అ: మన అమ్మాయి?

స్వా: వాళ్ళ స్నేహితుడి ఇంట్లో వుంటున్నారుట.

అ: ఆసుపత్రిలో వున్నా డన్నారు?

స్వా: తిరిగి వచ్చేశాడటలే.

అ: పాపం వాళ్ళెన్ని కష్టాలు పడుతున్నారో!

స్వా: ఒక అయిదు వందల రూపాయలు పంపమంటున్నారు.

అ: అంతేకదా—పోనీ పంపండి.

స్వా: ఎంతకాలమని ఈ ఎరువు బ్రతుకు? వాళ్ళ స్వయం సంపాదనమీద ఆరు మాసాలయినా బ్రతక లేనివాళ్ళు—పెళ్ళాంతో కాపురం ఎలాగ చేస్తారు?

అ: ఈ సొమ్ము అతను అడగలేదుగా మన అమ్మాయి···

స్వా: ఇలాంటి అప్రయోజకుణ్ణి ఎలాగ చూసుకొంది?

అ: అతని కేం—గ్రాడ్యుయేటు—చేయెత్తు మనిషి—స్పురద్రూపి—వెనక ఏవిధి బాధ్యతా లేనివాడు.

స్వా: అవన్నీసరే··· తన బాధ్యతయినా తనకి వద్దా?

అ: చిన్న వయస్సు ఏదో—సంసారి పాపం—

స్వా: పెద్దది పార్వతి దిగిందట—అది ఇక్కడ?

అ: మీ కెవరు చెప్పారు?

స్వా: ఎవరు చెప్తేనేంతే—ముందే ఎందుకు చెప్ప లేదు.

అ: మీరు మనస్సు కష్టపెట్టుకుంటారని.

స్వా: జబ్బు చేసిందా?

అ: లేదు.

స్వా: మొగుడు వదిలిపెట్టేశాడా?

అ: లేదు.

స్వా: దానికే విసుగెత్తి వచ్చేసిందా?

అ: లేదు.

స్వా: ఏమన్నా కావాలని వచ్చిందా?

అ: మరే···

స్వా: ఎంత?

అ: అయిదు వందలు—

స్వా: అయిదు వందలే··

అ: అంత మాత్రానికే అలాగ కూలబడిపోతారేం—

స్వా: ఒక కూతురుకు అయిదు వందలు, మరొక కూతురు ఇబ్బందుల్లో వుంటే మరొక అయిదు వందలు—

అ: ఇలాంటి అయిదువందలెన్నయితే లెక్క మీకు? కట్నాలు లేకుండా ఇద్దరు కూతుళ్ళ పెళ్ళిళ్ళయి వాయి సంతోషించండి.

స్వా: ఎందుకు? కట్నాలులేకుండా కాని టికానా లేని వాళ్ళకి కట్టబెట్టావా? ఓలి తక్కువని గుడ్డివాణ్ని పెళ్ళిచేసుకుంటే··· వున్న కుండలన్నీ పగల గొట్టేంత టట.

అ: అదేం ఖర్మం. మన అమ్మాయిలిద్దరికీ మంచి సంబంధాలే వచ్చాయి. పదేసివేలుకట్నాలు గుమ్మరిస్తే ఇలాంటి సంబంధాలు దొరుకుతాయా? వాళ్ళంతట వాళ్ళు వెదకుకొని ఈ కాలంలో ఇలాంటి వరుల్ని తెచ్చుకున్నారంటే···

స్వా: తెచ్చుకున్నందుకు అనుభవించమను. తండ్రి గారి దగ్గరికివచ్చి చెయ్యిచాపడం ఎందుకు?

అ: ఏవో తాత్కాలికంగా కష్టాలు కలిగితే అవి ఎల్లకాలం కాపురముంటాయా?

స్వా: అతనేదో కవి, శిల్పి అన్నావు? కథలు వ్రాస్తాడు, బొమ్మలు గీస్తాడు అన్నావు—అవేమి డబ్బు ఇయ్యవా?

అ: ఇస్తాయి కాని ఇప్పుడు చిక్కులో పడ్డాడు.

స్వా: చిక్కులో పడ్డవాడు, వుత్తరం వ్రాయవచ్చు, టెలిగ్రాం పంపవచ్చు, పన్నడగవచ్చు.

అ: అవన్నీ ఎందుకు అతని భార్యనే పంపించాడు.

పా: ఆయనేం పంపించలేదు. నేనే వచ్చాను. నే వచ్చినట్టు ఆయనకి తెలియనైనా తెలియదు.

స్వా: అరే పార్వతి—ఇదేమిటి ఇలాగ తయారయింది ఒక పెళ్ళాడే బొమ్మలాగ.

అ: ఉండండి··· మీరు మరీను—కొత్తగా పెళ్ళి చేసుకొని వచ్చిన పెళ్ళికూతుర్ని ఇలాగేనా దీవించడం?

స్వా: ఏమి టీ వేషం?—ఈ ఆకారం—ఈ వాలకం.

పా: మొదట్నుంచీ నాన్నగారికి నే నంటేనే ఇష్టం లేదు.

అ: ఎందుకులేదు. నీ వాలకం వింతగా వుండటం చేత···


స్వా: ఇష్టంలేకపోవడమేకాని ఆ కంటిమీద దెబ్బ ఎలాగ వచ్చింది?

అ: వాళ్ళ హోటలులో, ఒక పేట్ జీ పిచితో కొట్టాడట—

స్వా: పేట్ జీయా?

అ: అతనేం చేసేదీ తెలుసుకొనే స్థితిలో లేడట మీ అల్లుడని కొట్టబోతే పార్వతికి తగిలింది.

నమ్మకమైన కళ్ళజోళ్లు
సరసమైన ధరలకు



మోహన్ ఆప్టికల్ కంపెనీ
ఏలూరు రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ.

స్వా: మంచిపని అయిందది—పోనీ పెళ్ళి అయినా తర్వాతయినా సుఖంగా వుంటే అదే చాలు మీ ఆయన.

పా: కవి—శిల్పి—ఆర్టిస్టు కావ్నా.

స్వా: కవిత్వమూ కళా సంసారులకెందుకు పనికి వస్తాయి?

పా: ఎంతసేపు పేర్లూ, లెక్కలూ చూసుకొనే వాళ్ళకి అర్థం కాదు.

స్వా: అదే అంతమాత్రానికే కోపం వచ్చి ఏడు గొత్తారి. ఈ పిల్లలకి ముక్కుమీద వుంటుంది కోపం, వాళ్ళ తల్లిలాగ—

ల: ఆడపిల్లలకి తండ్రిపోలి కంటారు. పిల్ల వస్తే మంచి చెడ్డా అడగాలిగాని ముందే ఫయిపెట్ట హడల కొట్టితే వాళ్ళేమనుకొంటారు?

స్వా: అతగాడేడి?

ల: అదే నే చెప్పబోతుంటే చెప్పనీయరు. అతగాడు జెయిలులో వున్నాడట.

స్వా: జెయిలులోనా? ఏం చేశాడు దొంగతనమా?

ల: కాదు—అక్కడ హోటలులో చెయ్యి విసరితే గాజా తలుపులు పగిలిపోయాయట. అవీగాక ఒక పంద రూపాయలనోటు అత డిచ్చింది మారలేదట...

స్వా: దొంగనోటేమో...

ల: ఆ సంగతి అతనికేం తెలుస్తుంది. కథేదో వ్రాశాడట—ఆ పుస్తకాల కంపెనీ వాళ్లిచ్చిన నోటది.

స్వా: ఏమైతేనేం. జెయిలులో వున్నాడు.

ల: అయిదు పందలయినా ఇస్తేగాని జామీనుమీద విడుదల చెయ్యరట.

స్వా: పార్వతిని రమ్మను—నేను చూస్తాను.

ల: మీరెంత మంచివారండి...ప్రథమ కోపంగాని.

(టెలిఫోన్ మోగుతుంది. లక్ష్మి లేస్తుంది.)

ల: కౌన్...మజ్ను...అచ్ఛాహీ సబ్జే...థోడా దేడ్‌కా బాద్...సాబ్...నహీ.. నికలగయా...బహుతచ్చా. సుక్రియా...జై జై...


స్వా: ఏమిటది...నాకు హిందీ ఒక్కమాట తెలియదు.

ల: మళ గౌరికోసం.

స్వా: గౌరి కోసమా?

ల: గౌరి అతన్ని ప్రేమిస్తుందట—

స్వా: ప్రేమ—గౌరి కింకా పదహారేళ్ళు నిండలేదు—ఇంకా కాలేజీలో చదువుకుంటూనే వుంది.




ల: అవును—ప్రేమిస్తుంది...చాల ముందుకు వచ్చింది.

స్వా: ఎవరబ్బాయి?

ల: అబ్బాయి కాదు పెద్దవాడే.

స్వా: ఎంత వయస్సుంటుంది?

ల: ముప్పై ఎనిమిదేళ్ళు.

స్వా: చచ్చాం...ఏం చేస్తుంటాడు.

ల: సినిమాస్టార్. సంగీతం పాడతాడు...పాడినప్పుడల్లా అతని కళ్లవెంబడి నీళ్ళు వస్తాయి. అతనితోపాటు వినేవాళ్ళందరికీ కళ్లనీళ్ల పర్యంతం తెప్పిస్తాడు.

స్వా: ఏమీ పాడకుండానే నీకూ నాకూ కళ్లనీళ్ల పర్యంతం తెప్పించాడు.

ల: చూడు...మొన్న మహాజన సభలో పాడితే వచ్చిన జనం అతని చుట్టూ మూగితే పోలీసుల్ని పిలవవలసి వచ్చిందట.

స్వా: ఈ పిచ్చి పీనుగుని మన గౌరి ఎలాగ చూచింది?

ల: వాళ్ళ కాలేజీకి పిలిచారట. గౌరికి ఆటోగ్రాఫ్ సంతకంచేసి ఇమ్మా గొడ్డం నిమిరాడట—గౌరి అతని హోటలుకి వెళ్లి చూచి అతని ఫొటోగ్రాఫ్ తెచ్చింది. ఇంకోసారి గౌరి పాట విని మెచ్చుకున్నాడట.

స్వా: చాలా దూరం వెళ్లిందన్నమాట. పోలీసు రిపోర్టు ఇవ్వాలి.

ల: అతనిని ఈ వేళ వుదయం మన ఇంటికి రమ్మని పిలిచింది గౌరి.

స్వా: గుడ్—వెరీ గుడ్—అయితే ఇక్కడ ఒక తిరునాళ్ళు. పోలీసుల్ని పిలవమంటావా?

ల: ఎందుకు ఇదంతా పేపర్లకి ఎక్కడానికా? ఒజ్జు గురించి ఏ వార్త వచ్చినా అది పత్రికలలో బ్రహ్మాండంగా ప్రకటిస్తున్నారు.

స్వా: ఈ వేళ వుదయమా? ఎప్పుడు వస్తాడు?

ల: అప్పుడే బయల్దేరాడు. దారిలో వుంటాడని ఆయన సెక్రటరీ చెప్పాడు. ఎన్నో ముఖాముఖి మీరు మాటలాడితే సరి.

స్వా: మాటలాడనిస్తాను—చావజంపి చెప్పులు మూస్తాను.

ల: అనవసరంగా ఆగ్రహపడకండి. శాంతం తెచ్చుకోండి.

స్వా: శాంతం...ఒక పిల్ల దొంగనోట్లవాడితో పోయింది. మరొకత్తె పిచ్చివాడితో పోయింది. మరొక్కతె...ముసలివాడితో పోతుందా? దాని వయస్సెంత ఇంగితమెంత? వాళ్ళని ఏనలేదు—పిల్లని కట్టడిలో పెట్టవలసింది నీవు

ల: నేనా?

స్వా: నీవే—ఈ గానసభలనీ, కళా ప్రదర్శనాలనీ, నాట్యమనీ, నవలలనీ ఇవన్నీ చెప్పి వాళ్ల జీవితాలు పాడుచేశావు. వీళ్ళు పిచ్చివాళ్ళుగా తయారయ్యారు. అందరికీ నచ్చినవి వాళ్లకి నచ్చవు. వాళ్ల కేం కావాలో వాళ్లకే తెలియదు.

ల: జరిగిపోయిందానికి ఏం చేస్తాంలెండి? జరగవలసింది చూడండి. ఆ పిల్ల లిద్దరికీ డబ్బు ఇస్తారా?

స్వా: ఎంతసేపు డబ్బు డబ్బు డబ్బు—నేను ఎంత సేపూ డబ్బు ఇచ్చే యంత్రంలాగ కనిపిస్తాను··· పిల్లలకైనా, తల్లికైనా. నాకు ఒక హృదయం వుందనీ, నేనొక మనిషిని అని గుర్తించరేమో.

ల: మీరితరుల్ని మనుషులుగా గుర్తిస్తేగా?

స్వా: ఇప్పుడేం చెయ్యమంటావ్ చెప్పు—ఈ గౌరి మాట.

ల: అతను రానివ్వండి··· మాటలాడండి.

స్వా: దీనికి ఒక జబ్బు—ఎవరైనా డాక్టరుకి చూపించాలి.

ల: నేను చూపించాను—ఆషా గారికీ.

స్వా: చూపించావా? ఏమన్నాడు?

ల: ఆ పాటగాణ్ణి మన ఇంటికి రప్పించి రెండు రోజులిక్కడ వుంచితే మంచిదన్నాడు.

స్వా: అదెందుకు?

ల: అతనూ మనలాగే ఎక్కి తొక్కుతూ, కాఫీతాగి తిరుగుతూ నడుస్తూ వుంటే, మామూలు మనిషిగా గౌరికి కనిపించితే ఆగ్నేషమటు పోతుందని···

(గుంపు కేకలు)

స్వా: ఏమిటి గోల లవతల ఎంత జనం? ఏ కేకలు?

ల: అతను వస్తున్నాడు—వుండండి···

స్వా: నేను మాటలాడతాను··· రానీ··· అదే··· ఆ తోటకారి ఆ రంగయ్య అలాగ పట్టుకొని ఏడిపితున్నాడేమిటి?

ల: ఈ సినిమా స్టారంటే దేవతలకంటె ఎక్కువైపోయారు.

(మజ్ను ప్రవేశం)

మజ్ను: అబ్బ, ఎంత కష్టమయింది. నమస్కారమండీ—మీరేనా స్వామి—మిసెస్ స్వామి···

ల: రండి··· ఏదైనా కూల్ డ్రింక్, కాఫీ···

మజ్ను: ఏమీ వద్దు. ఈ పేరుకాదు కాని చంపేస్తున్నారు. వీధిలోకి వెళ్ళడం భయం. ఆడవాళ్ళూ, మగవాళ్ళూ ఊపిరి ఆడనీయరు. నా షర్టు బొత్తాలు చింపివేశారు. జేబు లాగేశారు. ఒక జనానికి ఆభిమానం వచ్చినా కష్టమే. నా బెల్టు లాగేశారు··· బొత్తాలు···

ల: విరగబడి నవ్వుతుంది. పాపం—ఈ జనం···

స్వా: ఏమిటి లక్ష్మి ఆ వెర్రి నవ్వు. ఆ వీధిలో జనంతో నీకు మతిపోతుందా? సిగ్గు లేకపాతేసరి కూతుర్ని నవ్వులపాల్జేసి···

ల: ఏమిటి మీ పిచ్చి!

మజ్ను: ఏమిటి స్వామిగారు అంటారు?

ల: గౌరి సంగతి వారితో చెప్పాను.

మజ్ను: ఏమిటో చిన్నతనం. ఆ అమ్మాయి తప్పు లేదు.

స్వా: ఏమిటి నీ వుద్దేశం ఆ పిల్లకి నీమీద మనసు లేదని.

మజ్ను: ఆ పిల్లకేకాదు లక్షలకొద్దీ మహిళా మణులకి నేనంటే మనస్సు.

స్వా: మా గౌరి- మహిళామణి ఏం- కాదు—నీమీ

తెలియని పిల్ల. ఆమెతో ఏమిటి నీకు? నాని తల్లిదండ్రులు ఉండువాడివి.

మజ్నూ: ఈ కాలపు పిల్లల సంగతి మీకు తెలియదండీ స్వామిగారు. సినిమా స్టారులంటే పడి చచ్చిపోతారు. నిజానికి ఎన్ని పుత్తరాలో—పోషాలంటే ఎంత ప్రేమో.

స్వా: నీ సంగతి చెప్పు. నీ వేమి పిలిచ్చావుకుంటానే...

మజ్నూ: వాళ్ళ కాలేజీలో ఒకసారి మహాజనసభలో, ఒకసారి చూచిందట. ఒకసారి నా హోటలు రూములోకి తోసుకొచ్చింది. ఒక ఫోటో ఇచ్చి పంపించాను. మరొకసారి స్టూడియోకి వస్తే పాడించాను. అంతే. ఇలాంటివి చాలా చూచాను. ఈ ఆడపిల్లలతో జాగ్రత్తగా వుండాలి. చాలా ప్రమాదం. అందుకని అలాగ చేశాను. ఆ పిల్ల ఏం చేస్తే ఎవరు చూశారు.

(గౌరి మజ్నూ అంటూ వస్తుంది.)

స్వా: నీకేమన్నా పిల్లలా?

మజ్నూ: లేరు. భార్య వుంది—నాదగ్గర లేదు.

స్వా: ఆమె నిన్ను విడిచిపెట్టిందా? నీవే ఆమెను విడిచిపెట్టావా?

మజ్నూ: గౌరీ...అదిగో.

స్వా: ఇక్కడి కెందుకు. గౌరీ! పోపో గదికి పో.

గౌ: మజ్నూ...మీరు రావడం చూచాను. నా గుండె ఆగిపోయినట్టయింది. ఈ నరకంలోకి నీ వెందుకు వచ్చావు మజ్నూ.

స్వా: మరి...

అ: నేనే రమ్మని పిలిచాను.

గౌ: నీ భార్య నిన్ను వదలిపెట్టేసిందా మజ్నూ నిజంగా?

స్వా: అవన్నీ నీ కెందుకు. గౌరీ—పద—ఇదంతా వాలించమని అతనే అంటున్నాడు.

గౌ: అవునా మజ్నూ.

మజ్నూ: నీవు చాల తెలివితక్కువ పనిచేస్తున్నావనుకొంటా.

స్వా: తెలివితక్కువకాక—అతని వయస్సెంత, నీ వయస్సెంత?—పదహారేళ్ల బాలకుమార్తె నలభై యేళ్ల వాడితో...

గౌ: ప్రేమకి వయస్సేమిటి? ప్రేమ గుడ్డిది.

మజ్నూ: అదంతా సినిమాలలోనూ, పుస్తకాలలోను.

గౌ: నీ భార్య నిన్ను ప్రేమించలేదా?

మజ్నూ: ప్రాణాలు తీసింది. విసువెత్తి తన్నేవాడిని. అందుకని పుట్టింటికి వెళ్ళిపోయింది.

గౌ: అన్నీ అబద్ధాలు. అయినా సరే...నిన్ను మరవలేను.

అ: ఏమిటి గౌరీ అది? మీనాన్న ఎదటే!

గౌ: మజ్నూ—మా కాలేజీకి వచ్చిన రోజే నా మనస్సు అర్పించాను. మనసులు వేరైనా తను ఒకటే నోయి—

మజ్నూ: అవన్నీ పాటల్లో—నిజానికి కాదు.

గౌ: ఒక్కసారి ఆ పాట పాడవు మజ్నూ—

విను మరవలేను లైలా

ఈ రేయి హాయి లీలా...

స్వా: గౌరీ! పైకి వెళ్తావా వెళ్ళవా?

గౌ: వెళ్తాన్లే—ఇంకా మళ్ళీ రాకుండానే వెళ్తా.

అ: వెళ్ళిపోయింది.

మజ్నూ: మరేం అఘాయిత్యం చెయ్యదుకదా... ఇక్కడికి రాకపోతే చచ్చిపోతానని బెదిరించింది.

అ: వెళ్ళి చూచిరండి. మిమ్మల్నే.

స్వా: ఉండండి వెళ్ళి వస్తాను.

మజ్నూ: మరేమీ ఘోరం చెయ్యదుకదా?

అ: దాని కది అలవాటే. వాళ్ళ నాన్నగారిని బెదిరించడానికి అలాగ చేస్తుంది. ఆ కిటికీ తలుపులు వేసివున్నాయి. బాతురూమ్ గది...క్రింద వరండా వుంది. దానిలోకి దూకుతుంది.

మజ్నూ: తెలిసే ఆ సంగతి ఆయనకు తెలియదా

అ: తెలిసే మరిచిపోతూ వుంటారు.

స్వా: మీరు నిజంగా పాడితే ఏదీ ఒక పాట పాడండి.

మజ్నూ: క్షమించాలి—నాకు రికార్డింగు వుంది.

అ: ఉండండి...టెలిఫోన్ చేయండి.

మజ్నూ: వెళ్ళాలి. క్షమించండి.

స్వా: ఆయనకి పని వుందంటే వుండిపొమ్మంటావేం...

అ: మజ్నూ...

మజ్నూ: బైబై...గౌరితో చెప్పండి.

(గౌరి పడక గది)

అ: ఎలాగుందండీ డాక్టరుగారూ?

డాక్టు: బాగానే వుంది.

స్వా: ఎక్కడయినా దెబ్బ తగిలిందా అంతపైనించి పడింది.

అ: పైనించి ఏం పడలేదు. పీట చూచుకొని ఆ సిమెంటు గొడుగు అనుకుని గుమ్మంలోకి పడింది.

డాక్ట: వంటికి దెబ్బలేమీ తగలలేదు. మనస్సు బాగాలేదు. ఈ వయస్సు పిల్లకి చిక్కేమిటంటే?

స్వా: దాని వయస్సెంత పదహారు సంవత్సరాలే కాదూ?

డాక: అయినా సరే ఆ పిల్ల ఎవరినో ప్రేమిస్తుందట—అతణ్ణే

స్వా: వాడు దానికి తండ్రిలాగుంటాడు.

అ: పైగా అతనికి ఒకసారి పెళ్ళి అయింది. భార్య జీవించి వుంది.

డాక్టు: అయినా, ఆ అమ్మాయి ఒక పిచ్చిలో వున్నపుడు అది పోయేటట్టు చూడాలి.

స్వా: అదెలాగో చెప్తారనేకదా మిమ్మల్ని పిలిచింది. మీకెంతకావలిస్తే అంత సొమ్ము ఇస్తాను. దానికీ వెర్రి కుదిరిందంటే అయిదు వందలు రూపాయలిమ్మన్నా ఇస్తాను.

డాక్టు: నా సలహా ఏమిటంటే, ఈ వెర్రి మానితే మానుతుంది, లేకపోతే హిమాలయ పర్వతంమీదికి పోయి తపస్సు చేసుకుంటాను అనండి. దెబ్బతో కుటుంబం అంతా హడలిపోయి మీరు చెప్పినట్టు వినాలి.

స్వా: ఆ బెదిరింపు చాలసారులు చేశాను. లాభం లేదు. పోతే పొమ్మంటారు. నేవెళ్తే నాకూడ వాళ్ళూ వస్తామంటారు.

తల్లి: నీవు చెప్పిన మాటను వినకుంటే పోలీసుల్ని పిలువనంపుతాను. నిన్ను పట్టుక పొమ్మని చెబుతాను.

కుమారుడు: మంచిదమ్మా! నీ వలా చేస్తే మనింటికి పోలీసులు రాగానే లైసెన్సు లేకుండా మా అమ్మ ఒక కుక్కను పెంచుకొంటున్నదని వారికి చెబుతాలే.

డాక్టు: అయినా తమాషాకి ఒకసారి ఎక్కడికైనా పోయిచూస్తే.

స్వా: నేనిల్లు విడిచి అసలే వుండలేను. కాళ్ళ నొప్పులతో...

డాక్టు: ఇంట్లో వుంటే కాస్త కఠకుదనం నేర్చుకోవాలి. మీ భార్య, పిల్లలు ఎవళ్ళ ఇష్టం వచ్చినట్టు వాళ్ళు ఆడిస్తూ వుంటే...

స్వా: చాల్లేవయ్యా—ఈ పిల్ల జబ్బు మాన్పమంటే...

డాక్టు: మళ్ళీ గోల—ఆ మజ్నూ వచ్చినట్టున్నాడు.

అ: వచ్చాడు, డాక్టర్ మీరు పిలిచారా?

స్వా: అయితే ఈసారి నిద్రమందిచ్చి ఆ పిల్లని లేవనీయకూడదు.

అ: నేనిప్పుడే నిద్రమందు ఇచ్చివచ్చాను.

డాక్టు: అయితే ఈ ఇంట్లో అంతా డాక్టర్లే. వేరే నేనెందుకు?

అ: ఇంట్లో అంతా డాక్టర్లుకాదు. అంతా రోగులు.

డాక్టు: అదుగోమజ్నూ కాబోలు—నేవెళ్ళి వస్తాను.

అ: మంచిది...మీరుంటే అతని వైద్యం జరగదు.

స్వా: మళ్ళీ వచ్చావా నాయనా?

మజ్నూ: ఇక్కడే ఎవరో రమ్మన్నారే? ఏమయింది?

స్వా: నీవు వెళ్ళిన తర్వాత ఆ బాతురూమ్ గది కిటికీలోంచి క్రిందకి దూకివేసింది.

మజ్నూ: నిజమే...

స్వా: నీతో వేళాకోళం ఏమిటి?

మజ్నూ: దెబ్బ తగిలిందా?

స్వా: లేదు కాని ఇలాంటి పిచ్చిచేష్టలు చేయడానికి కారణం ఎవరో గ్రహించావా?

మజ్నూ: అదే నాకేమీ బోధపడకుండా వుంది.

అ: గౌరి కిటికీనుంచి దూకేసిందని కష్టపడుతున్నావా అదంతా నాటకమే.

స్వా: లేకపోతే గౌరి నిజంగా దూకాలని నీ వుద్దేశమా?

(మిగతా 62 వ పేజీలో)

(31 వ పేజీ తరువాయి)

శే: అదెక్కడ దూకిందో చూపిస్తాను రండి.

మజ్ను: మీరు వెళ్లిరండి...గౌరి నిద్రపోతుందని తలుస్తా.

పా: హలో.

మజ్ను: ఎవరది?

పా: ఈ ఇంటి ఆడపడుచులలో నేనొక్కర్తెను. నీవేనా సినిమాస్టార్, ప్లేబ్యాక్ గాయకుడు మజ్ను అంటారు.

మజ్ను: రైట్.

పా: నువ్వు పాడితే కన్నీరు కాలువలై ప్రవహిస్తాయట.

మజ్ను: నిన్నలాంటి పామరులకి—మీలాంటివారికి కాదు.

పా: మాలాంటివారంటే—నాలో ఏం చూశావు?

మజ్ను: మీ వేషమూ, దుస్తులూ చూస్తే... పేరేమిటన్నారు?

పా: పార్వతి.

మజ్ను: అంటే పార్వతి శేఖర్. ఆ డిటెక్టివ్ కథలు వ్రాసే శేఖర్ని పెళ్లిచేసుకున్నావుగా...

పా: చేసుకుంటే చేసుకున్నాను. నీకేం?

మజ్ను: వాడసలే పిరికి. నీలాంటి పిల్లకూనతో ఎలాగ వేగుతున్నాడా అని.

పా: చాలులే—నీవు సినీస్టార్వైతే నాకెక్కువా?

మజ్ను: చచ్చాను.ఆ తలగడాతో కొట్టావు కాబట్టి సరిపోయింది.

పా: చూడు మజ్ను—ఇప్పటికే మా ఇంటి గుట్టు రచ్చకెక్కించావు—మా చెల్లెలు గౌరి బ్రతుకు నవ్వులపాల్జేశావు. ఇంక నీ వుద్దేశం?

మజ్ను: ఈ ఇల్లు నేను ప్రవేశించకమునుపే రచ్చకెక్కింది. మీలాంటి ఆడపడుచులతో...

పా: మరేం ఫర్వాలేదు. నువ్వు కొత్తగా తప్పు పట్టనక్కరలేదు.

మజ్ను: మీరు ఇష్టంవచ్చినట్టు తిరగండి, కేకలు వేయండి. అది ప్రదర్శనకూడా చేస్తేనేం చిక్కు. ఆ డ్రెస్సు చూస్తే—వెండితెరమీద వెల్గిందే నాకే తలవంపులుగా వుంటే. ఆ పంట్లాము లేమిటి? ఆ కోటేమిటి?

పా: అవన్నీ నా ఇష్టం—నా భర్త కిష్టం.

మజ్ను: వీధిలో పోతుంటే ఎవరైనా ఏమైనా అనుకుంటారేమో అనే భయం వద్దా అని.

పా: ఇంత అసహ్యంగా వుంటే తీసేస్తానుండు.

గౌ: పారూ—అక్కయ్యా ఏమిటది? వీవతనిని ఒంటరిగా చూచి నీ వేషాలు చూపించి...

పా: ఏమీ లేదు. నీవుపోయి పడుకో.

గౌ: సిగ్గులేదూ? పెళ్లయినదానివి పరాయి మగవాడితో, నీ చెల్లెలు ప్రేమిస్తున్నవానితో...

పా: చాల్చాలు పోయి పడుకో—నాన్నని పిలవనా?

గౌ: పిలు—నాకేం భయమా? అతనిని నీ వలతో పట్టుకోవాలని చూస్తున్నావా? కాదనే...

పా: ఛీ ఛీ. ఏమి టది? ఆ గుడ్డలు తీసేసుకుంటూ వేమిటి?

గౌ: నిన్ను చంపుతాను—నిన్ను చీల్చేస్తా.

మజ్ను: మీ కిద్దరికీ పెళ్లి ఇలాగ కాదు. పేకానారి అబ్బాయితో, కొరడా పెళ్లికొడుకుతో ఏయ్ ఈ గుడ్డ తిరిగి వేసుకుంటావా? వేసుకోవా? ...రండి. మీరిద్దరూ ఒకళ్ల చేతులు ఒకళ్లు పట్టుకొని మళ్లా ఎప్పటిలాగ స్నేహంగా వుండాలి. అలాగా? చెయ్యి పట్టుకో.

స్వా: చెయ్యి పట్టుకోవాలి...చూడు పోలీసులకి అప్పగిస్తే ఆరు సంవత్సరాల కఠిన శిక్షకి తక్కువ పడదు.

గౌ: అలాంటి పని చేయవద్దు నాన్నా!

స్వా: పో అవతలకి పో—

శే: ఏమి టిదంతా? పార్వతీ, గౌరీ!

మజ్ను: సవతుల కయ్యం.

పా: మేమిద్దరం దెబ్బలాడుకుంటే రాజీచేసి, నన్ను గౌరి చేతులు పట్టుకోమన్నాడు అంతే.

శే: అసలు దెబ్బలాట ఎందుకు వచ్చింది?

గౌ: తన కోటు తీసి అతనిని వలలో వేద్దామను కొంటూ వుంది.

పా: ఛీ ఛీ...అవేం మాటలు—నేను డ్రెస్సు మార్చి...

గౌ: అక్కయ్యకు బదులు నేను ఇలాగ చేశాను.

స్వా: సిగ్గు లేకపోతేసరి...మీరిద్దరూ చివరికి అతని ప్రాణాలు దక్కించారు. వాడితో కట్టుకట్టుకుని చస్తే

మజ్ను: అయ్యా స్వామిగారూ? మీ రేమీ అనుకోక పోతే ఒక మాట చెప్పదలచుకొన్నాను.

స్వా: మిమ్మా వీళ్లని ఆ సముద్రంలోకి విసరిపారే స్తాను.

గౌ: అతన్ని గెంటివేసే ముందు నన్ను చంపెయ్యి.

స్వా: ఏమన్నావు? చంపడం ఒక గొప్పా?

శే: నిజానికి ఇందులో మజ్ను తప్పులేదు. అతను మనకి సహాయం చేస్తున్నాడు.

గౌ: అంత మంచివాడీ ప్రపంచంలో లేడు.

పా: అతని మూలాన్నే తెలిసింది—నే నెంత అసహ్యం దుస్తులు వేసుకొని తిరుగుతున్నానో.

స్వా: ఊహూ! హూ! ఇంతకీ చెడ్డవాణ్ణి నేను. పోతాను—ఈ ఇంట్లో నేనొక్క క్షణం వుండలేను.

మజ్ను: ఇంటి యజమాని మీరే అలాగంటే ఎలాగ? ఉండండి—ఎక్కడికి వెళ్తారు?

గౌ: నాన్నా! మమ్మల్ని అందరినీ విడిచి వెళ్లిపోతే మా గతేంకాను?

స్వా: ఏమీ కాదు?

పా: ఇది నీ ఇల్లు—నీ సంసారం—నీ కుటుంబం.

స్వా: సంసారం పోదరం మూలం.

శే: మీ సంసారాన్ని ఇలాగ వదిలి ఎక్కడికి వెళ్తారు?

స్వా: నాకు సంసారం లేదు

పా: ఇల్లు.

స్వా: నాకు ఇల్లూ వాకిలి లేదు.

మజ్ను: మీ భార్య పిల్లలు.

స్వా: నాకు భార్య లేదు. పిల్లలు లేదు. కైలాస యాత్రాయణం.

మజ్ను: నను విడిచిపోకుమా—ఓయి కనకా నను విడిచి పోకుమా—ఓ ప్రియతమా నే వెళ్లి వస్తా...మీ రుండండి...(మజ్ను వెళ్తాడు.)

గౌ: నా మజ్ను...వెళ్లాడు.

పా: మజ్ను మాటకేం...నాన్న కోపంతో ఏం చేస్తారో.

గౌ: అదంతా నీమూలాన్నే.

పా: కాదు నీమూలాన్నే...ఆయన వస్తే ఒక్క క్షణం వుండను.

గౌ: జెయిలులో పెట్టినవా డెలాగ వస్తాడు?

పా: వస్తాడు—నే నంతా ఏర్పాటు చేశానుగా?

గౌ: అలాగ చెప్పు...

పా: ఎవరో వస్తున్నారు చూడు!

గౌ: నాన్నతో మాటలాడటానికి.

పా: పద లోపలికి—పెళ్లికాని పిల్లవి. ఇప్పటికే నావా రోష్నా పాలయ్యావు.

(మధు ప్రవేశం)

మధు: నమస్కారమండీ! తమరేనా స్వామిగారు?

స్వా: ఏమిటి కావాలి నీకు?

మధు: నేను దినవార్త పత్రిక నుంచి వచ్చాను. నా పేరు మధు. సినిమా వ్యాసాలు వ్రాస్తూ వుంటాను. ఇక్కడ మజ్ను రావడం, మీ అమ్మాయి ఆత్మహత్యా ప్రయత్నం చేసుకోవడం—ఆ వివరాలు తెలుసుకుందామని వచ్చాను.

స్వా: నీకు సిగ్గూ బిడియం లేదు. వివరాలు తెలుసు కుంటాడట వివరాలు.

మధు: అసలు సంగతి తెలియకపోతే అతిశయోక్తులతో మరింత ప్రమాదం కలుగుతుంది. అందుచేత...

స్వా: నాకు మతిపోయేటట్లుగా వుంది...ముందు పద.

పా: నాన్నా! ఈపాటికి వదుకోకూడదూ?

స్వా: మా పెద్దమ్మాయి పార్వతి. నీలాంటివాడినే ఒక కవిగాడని పెళ్లి చేసుకుంది.

పా: ఈయ నెవరు?

మధు: దినవార్త పత్రికా విలేఖరిని.

స్వా: అమ్మా పార్వతీ—నీ కీ చీర ఎంతో అందంగా వుంది. సలక్షణంగా అలాగ తల దువ్వుకొని గుత్తంగా కోక కట్టుకొని లక్ష్మీదేవిలాగ తయారుకాక ఆ పంట్లాములూ, కోటులూ అవీ...

పా: ఈయ నెవరు?

స్వా: ఎక్కడికమ్మా ప్రయాణంలో

పా: రైలు స్టేషనుకి

స్వా: మీ అయ్యన్న వస్తాడేమో!

పా: వస్తే రానీ—నేను అందుకే చూడటానికి వెళ్తున్నా.

స్వా: ఆ సొమ్ము అంది వుంటుందా?

పా: పాడు అయిదువందలు రూపాయ లిచ్చావని ఎన్నిసార్లు చెప్పుతావు నాన్నా!

స్వా: అది కాదు...ఎక్కడికి...

పా: ఏం విశేఖరిగారూ! నా కో టాక్సీ చూచి పెడ్తారా?

మధు: తప్పకుండా రండి పార్వతిగారూ, క్షమించండి స్వామిగారూ!

స్వా: తిరిగి ఈ గుమ్మం తొక్కు చెప్తాను.

గౌ: ఎవరు నాన్నా! మజ్నూ తిరిగి వచ్చాడా?

స్వా: కాదు వాడికోసం వచ్చి వచ్చిన వాడు.

గౌ: అక్కయ్యేది? ఎక్కడికి వెళ్తుంది?

స్వా: ఏమో...వాడిక్కూడా...

గౌ: ఆ మజ్నూ వెంట పడింది...వాడికోసం.

స్వా: ఏమి టా మాటలు, మీ అక్కయ్య పెళ్లి చేసుకొంది.

గౌ: వాడికీ పెళ్లి అయింది.

స్వా: అందుకే వాడి పేరు కలలోనైనా రానీయ వద్దంటాను.

గౌ: ఇంక ఇదే కడసారి...ఈసారి రెండు నిమిషాలు అతనితో మాటలాడి తెలెంపులు వేసుకొంటా.

స్వా: వాడేనా ఏమిటి? ఎవరు?

(శేఖర్ ప్రవేశం)

శేఖర్: స్వామిగా రిల్లు ఇదేనా?

స్వా: ఇదివర కెన్నడూ ఈ గుమ్మం తొక్కని ప్రతివాడెవ్వడు ఈ గడపమీద అడుగుపెట్టి ఇదే ప్రశ్న? స్వామిగా రిల్లు.

శే: మీరేనా స్వామిగారు. నమస్కారం మామగారు!

గౌ: ఎవరు—పార్వతక్కయ్య భర్త...

శే: అవును—నేను శేఖర్ని. పార్వతి చెల్లెలు...

గౌ: అవును—అయితే...

శే: తొలి చూపులోనే కటాక్షించింది నా మరదలు—

స్వా: నీ పెట్టె బేడ తీసుకొని ఇక్కడికే వచ్చేవా దరాసరి.

శే: ఏదీ నా ప్రాణేశ్వరి—నా ప్రియురాలు.

స్వా: మామూలు భాష రాదా?

శే: నా భార్య మీ పెద్దమ్మాయి...

స్వా: ఎక్కడికో వెళ్లింది. అవునుగాని ఇక్కడే మకాం వేద్దామని వచ్చావా లేక హోటల్లో దిగావా?

శే: మామగా రిల్లుండగా హోటలులో దిగితే మర్యాదగా వుంటుందా?

స్వా: మంచి మాటలే నేర్చావే...ఊ! తప్పదన్న మాట. సరే నీ కో గది చూపించి వస్తాను రా... (వెడతారు)

(మజ్నూ ప్రవేశం)

గౌ: మజ్నూ...వచ్చావా? ఇప్పటికి నీ కోరిక తీరిందా?

మజ్నూ: వచ్చాను. కాని మునపటిలాగ పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే వెళ్లిపోతాను.

గౌ: ఏమీ అనను. నాతో మనసిచ్చి ఒక్కక్షణం మాటలాడు చాలు.

మజ్నూ: నాకు టైమయిపోయింది. స్టూడియోకి వెళ్లిపోవాలి త్వరగా...

గౌ: మజ్నూ! నేను కథకురాల్ని కావాలని వుంది. నా కథ సినిమా తీయిస్తావా? మంచి కథ చెప్తా. నేను వ్రాసిన కథ, వార పత్రికలో పడింది.

మజ్నూ: ఇంకా మంచి కథలు వ్రాయి.

గౌ: అప్పుడుగాని మీ ఆవిడ ఎందుకు వదలి పెట్టింది!

మజ్నూ: మా కిద్దరికీ పడక...

గౌ: ఎక్కడుంది?

మజ్నూ: పుట్టింటివద్ద—విశాఖపట్నంలో.

గౌ: నీ కామెమీద ప్రేమ వుందా?

మజ్నూ: తప్పకుండా.

గౌ: ఆమెను నేను చంపగల్గితే...

మజ్నూ: అమ్మాయి—నీవు చదివిన కథలవల్లా, సినిమాలవల్లా నీ మెదడు చెడిపోయింది. నీ పసితనం పోలేదు.

గౌ: నేను పెద్దదాన్నయాను. వంట చేస్తాను. సంసారం సరిదిద్దుతాను. ఏం చెయ్యమంటే అదే చేస్తాను.

మజ్నూ: పని ఇవన్నీ నా భార్యకూడా చేస్తుంది.

గౌ. [illegible]

మజ్నూ: గౌరీ నేనంటే ఎందుకు నీ కీ వ్యామోహం?

గౌ: నీ కంఠస్వరం చూచి, నీ పేరు చూచి... నీ కీర్తి చూచి...

మజ్నూ: ఇదంతా కల్ల—నాకు వచ్చిన కీర్తి అంతా అబద్ధం. నేను స్వయంగా పాడను. నేను పాడినప్పుడల్లా టేపు రికార్డులో పాట వేయిస్తాను. నేను పెదవులు కదుపుతాను. అంతే.

గౌ: మరి ఏడ్పు?

మజ్నూ: నేను నిజంగా ఏడ్వను. ఆ పాట వస్తుంటే కళ్లల్లో వుల్లిరేకలు పెట్టుకొంటాను. ఏడ్పు వస్తుంది.

గౌ. నన్ను మోసంచేయడానికివన్నీ చెప్తున్నారు అబద్ధం.

మ: కాదు నిజమే—నేను మొదట హాస్యనటుడుగా వుండేవాడిని. ఒక్కటీ గిట్ట లేదు. నన్ను పిలిచేవాళ్లే లేకపోయారు. అందుకని ఈ ఏడుపుపాట మొదలు పెట్టాను. పాట పాడటానికి ఒకరిని బ్రతిమలాడి అతనికి సొమ్ము ఇచ్చాను. సినిమాలో నా పాటలన్నీ ప్లేబాక్ పాటలే.

గౌ: ఇదంతా పచ్చి—అబద్ధం. నన్ను మాయ చేయడానికి ఇదంతా చేస్తున్నారు.

మజ్నూ: లేదు నిజం—అక్షరాలా నిజం. చూడు నేనెప్పుడూ ఒక పెట్టెకూడా తెస్తానందుకే.

గౌ: అయితే నా దేవత నేల కూలిపోయింది. నేను బ్రతికి ఏం లాభం? చచ్చిపోతాను

మధు: మజ్నూ—మీ సంభాషణ అంతా నిజమేనా?

మజ్నూ: అక్షరాలా నిజం? ఎవరు నువ్వు? మా సంభాషణ విని ఏంచేద్దామని?

మధు: పత్రికలో వేస్తాను. వివరాలన్నీ ప్రకటిస్తాను.

మజ్నూ: దానివల్ల ప్రయోజనం...

మధు: ఒకే అవకాశం—తిరిగి ప్రమోషన్... నాకు తల్లీ దండ్రీ ఎవరూ లేరు. ఇంతవరకు నే వుద్యోగం చిక్కలేదు. ఈ దినపత్రికలో విలేఖరిగా చేరాను. ఈ తొలి కార్యంతో గెలిస్తే, జీవితంలో కూడా గెల్చినట్లే—తొలి ప్రేమకూడా ఫలించినట్లే.

గౌ: చూడు! నిన్ను చంపి నే నిక్కడ చచ్చిపోతా...

మజ్నూ: ఏమిటా పిచ్చి చేష్టలు. ప్రేమ, పిచ్చితనం, కవిత్వం ఒకటే తరగతిలోకి వస్తాయంటారు. చూడమ్మాయీ—దీపంవుండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి. నీవు మంచి యుక్తవయస్సులో వున్నావు. ఇప్పుడే నిన్ను కోరివచ్చిన వానిని అంగీకరించు—ఇది కాస్తా మించి పోనిస్తే నీవు కాళ్లా వేళ్లా పడినాకాని నీమాట వినే వాళ్లు వుండరు. ఎవరికైనా అంతే—జీవితం పూవు వంటిది. ఆ పూవులో తేనె వున్నంతవరకు ఎన్ని తుమ్మెదలయినా చేరతాయి. ఆ పరువం కాస్తా పోతే పూవు వాడిపోతుంది. బుగ్గిపాలవుతుంది.

మధు: చాల సంతోషం మజ్నూ, మీ సలహావల్ల నాకొక జీవనోపాధి చూపించారు. నన్నొక ఇంటివాణ్ణి చేశారు. మీ మేలు ఎన్నటికీ మరచిపోలేను.

స్వా: ఏం గౌరీ? ఈ ఇంట్లో వుండేది—వాడితో పోయేదీ నిశ్చయించుకొన్నావా?

మజ్నూ: నాతో కాదు స్వామిగారు—మీ అమ్మాయికిమంచి వరుణ్ణి సంపాదించి పెట్టాను.

మధు: నమస్కారమండీ మామగారూ!

స్వా: గుమ్మం ఎక్కవద్దంటే మళ్లీ ఇక్కడకి వచ్చా వెందుకు?

మధు: బ్రహ్మాండమైన రహస్యం కనిపెట్టాను. మీ అమ్మాయి పిచ్చి కుదిర్చాను.

స్వా: ఏమిటది?

మధు: ఈ మజ్నూ నిజంగా మజ్నూ కాడని, ఇతనికి పాట పాడటమే చేతకాదని, పాడితే—నిజంగా ఏడ్పురాదని—ఏడ్పు రావడానికి వుల్లిపాయలు కళ్లల్లో పెట్టుకుంటాడనీ...

గౌ: అదంతా అబద్ధం—నన్ను మాయచేయడానికి—

మజ్నూ: మాయ కాదు—నిజం...

గౌ: అయితే పో ఇక్కడినించి—ఒక్కక్షణం వుంటే చంపుతా...

స్వా: మా పెద్దమ్మాయివి ఏం చేశావు మధూ?

మధు: ఆమె ఆమె భర్త దగ్గరికి వెళ్లిపోయిం దండీ.

స్వా: పార్వతి పరమేశ్వరులు—తిరిగి ఎక్కడికి వెళ్లారు?

మధు: వాళ్లు పార్వతీ పరమేశ్వరులైతే [illegible] ప్రజాపతి [illegible]

అ: ఏమండీ! ఇదిగో బాధమ్మా—అల్లుడుగారూ వచ్చారు.

స్వా: ఏ యల్లుడుగారు?

గౌ. అతని భూదానం, గోదానం ఏమయింది?

స్వా: కన్యాదానంతో ప్రారంభించి శ్రమదానం, జీవనదానం, ప్రాణదానంతో పూర్తవుతుంది.

అ: ఏమిటో అశుభం మాటలు—అతనికి సాంఘిక సేవా సంఘంలో వుద్యోగం వచ్చిందట—నెలకు మూడు వందల రూపాయలు!

స్వా. దేవుడూ దెయ్యమూ లేదని ప్రచారం చేస్తే మూడు వందల రూపాయలు కాదు కాని మూడు చెల్లని దమ్మిడీలివ్వరు.

అ: మీ రెప్పుడూ ఇంతే ఆ మాటా విరగడయ్యాడా?

గౌ: అమ్మా.. వాడి పేరెత్తకు ఇంక?

అ: ఓహో అదా సంగతి—ఇతనెవ్వరు?

స్వా. మీ మూడో అల్లుడు మధు.

మధు: నమస్కారమండీ అత్తగారూ!

అ: మంచిది నీవైనా మా గౌరిని ఒక దారిలోకి తెచ్చి...

మధు: పూవులో తేనె వుండగానే వచ్చిన మధుపాన్ని నేను—నాకు సంగతి తెలిసి...

పా: నాన్నా...నే వెళ్ళిపోతున్నా...

స్వా: ఎక్కడికి?

శే: మాకు ఢిల్లీలో వ్యవసాయశాఖలో వుద్యోగం అయిందట.

స్వా: వ్యవసాయశాఖలో ఏం చేస్తావ్?

శే: మొక్కలు, పురుగులు—వీటి బొమ్మలు.

స్వా: ఇదా నీ అర్థం.

శే: మీ అమ్మాయిని ఆకర్షించడానికి నేను ఆకాశంనుండో దిగివచ్చిన ఆర్టిస్టులాగ నటించాను. నేనూ సామాన్యమైన మనిషినే.

పా: ఇతనిని ఆకర్షించడానికి నేనే వెర్రి మొర్రి వేషాలు వేశాను.

స్వా: అయిపోయిందేదో అయిపోయింది. ఇప్పుడైనా మీ కాపురాలు మీరు చేసుకొంటూంటే—మీకెలాగ కట్నాలు ఇవ్వలేదు గనక, మీ పేర ఒక్కొక్కళ్ళకి ఒక అయిదు వేలు బ్యాంకులో వేస్తున్నాను.

పా: నాన్నా, నువ్వెంత మంచివాడవి!

గౌ: ప్రథమ కోపం అంతే.

స్వా: అయితే అమ్మాయిలూ! మీరు ఎక్కడికి వెళ్ళినా మీ పరువే మిమ్మల్ని రక్షిస్తుందని జ్ఞాపకం పెట్టుకోండి.

మధు: పూవులో తేనె వుంటేనే తుమ్మెదలు ముమ్మరి మూగుతాయి.

అ: అమ్మయ్య. వాన వెలిసినట్టయింది. ఇప్పుడైనా అందరూ కలిసి సుఖంగా ఒకచోట కూర్చుని భోజనం చేద్దాం రండి. ★

(49 వ పేజీ తరువాయి)

ఆ మాటలు వినగానే యువరాణి చాలా సిగ్గు పడిపోయింది. అహం దెబ్బతిన్నది. ఉక్రోషం ముంచుకొచ్చేసింది.

అంతవరకూ ఎంతో యిష్టంగా కనుపించిన ఆ ప్రతిమను చూస్తుంటే యిప్పుడు అసహ్యాతి ఏర్పడింది. యిం కెందుకు? ఎప్పుడూ యిలాగే వుంటే ఆ ప్రతిమవల్ల తనకు కలిగే లాభం ఏముంది? కనీసం అందం కోసమైనా దాన్ని వుండనివ్వడం యిష్టం లేకుండా పోయింది.

తెల్లవారగానే ఆ ప్రతిమను తన కళ్ళ ఎదుటనే ముక్కలు ముక్కలు చేయించింది. ఆ ముక్కల్ని తీసుకెళ్ళి దూరంగా పారవేసి రమ్మని ఆజ్ఞ జారీ చేసింది యువరాణి.

యువరాణి దాసీలు ఆ ముక్కల్ని తీసుకెళ్ళి సరిగ్గా మునుపు ఆ శిల్పాంగనను చిత్రవధ చేసిన నది సమీపంలోనే పారవేశారు.

అక్కడ ఆ యిద్దరి ప్రేమైకజీవుల ఆత్మలు కలుసుకున్నాయి. ఆ పవిత్ర ప్రేమ ప్రపంచానికి చాటాలను కున్నాయి. ఆ రెండు ఆత్మలూ కలసి ఆ ప్రదేశంలో ఒక చెట్టుగా అవతరించాయి. ఆ చెట్టుకు రెండు రంగుల రేఖలతో పూలు పూస్తాయి. ఆ చెట్టే ముద్ద గోరింత! తరువాత అంతటా వ్యాప్తి చెందింది దా చెట్టు. అందులో తెలుపు రంగు ప్రియుడు; ఎఱుపు రంగు ప్రేయసి! ★

Printed and Published by A. Ramaswami Iyer, B.A., B.L., at the "Indain Express" Press Express Estates, Mount Road, Madras. Editor: Narala Venkateswar Rao.

(16 వ పేజీ [illegible])

[illegible]

[illegible] ప్రతిఫలం [illegible] గాయాలు [illegible] అవయవాలు [illegible] తాపులను అనేకంగా అనుభవిస్తున్నాడతను.

వానికేసి ఎండిన ఒడిలి తీగెలతో అల్లిన ఒక పెద్ద పూలబుట్ట ఉన్నది. పైనున్న పూలు కోయడంకోసం ఒక [illegible] కొడవలి కట్టిన దోటీ ఒకటి వానిపక్క ఉన్నది. ఒక క్షణం కూడా [illegible] ఒక నల్ల కంబళిముక్క [illegible] కట్టుకొంటూ ఉంటాడు.

ఇట్లాంటి దరిద్రపు [illegible] ముసలి ధార్మికుడు [illegible] ఆ చండిక నెప్పుడూ సేవిస్తూ ఆ ఆలయంలో ఉన్నాడు.

(సశేషం)

ది సివిల్ ఇంజనీరింగ్ కాలేజి

మచిలీపట్నం (కృష్ణా జిల్లా)

గవర్నమెంటుచే బి. ఇ. డిగ్రీకు సమానముగా రికగ్నయిజు కాబడిన ఎ. యం. ఐ. ఇ. పరీక్షలకు కోర్సు 16–12–56 నుండి ప్రారంభమగు. ఇంటరు (ఎం. పి. సి.) పాస్ అయినవారు రు. 1/– ఎం. ఓ. ద్వారా పంపిన ప్రాస్పెక్టసు పంపబడును.

ప్రిన్సిపాల్.